జూలై 01, 2024

**ప్రియమైన పింఛనుదారులకు నమస్కారం!**

మీ అందరి మద్దతుతో మీకు అండగా నిలిచే... మీ సంక్షేమం చూసే ప్రజా ప్రభుత్వం ఏర్పాటైంది. ఏ ఆశలు, ఆకాంక్షలతో అయితే మీరు ఓట్లు వేసి గెలిపించారో వాటిని నెరవేర్చడమే తక్షణ, ప్రథమ కర్తవ్యంగా మీ ఈ ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా మ్యానిఫెస్టోలో చెప్పినట్లు పింఛను ఒకేసారి రూ.1000 పెంచి... ఇకపై నెలనెలా రూ.4000 ఇస్తున్నాం. అలాగే దివ్యాంగులకు రూ.3000 పెంచి... ఇక నుంచి రూ.6000 ఇస్తున్నాం అని చెప్పడానికి నేను చాలా సంతోషిస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా 28 వర్గాలకు చెందిన 65,18,496 మంది పింఛన్ లబ్ధిదారులకు జూలై 1వ తేదీ నుంచే పెంచిన పింఛన్లు ఇంటి వద్దనే అందిస్తున్నాము. కొత్త ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ... మీ సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే మీకు మంచి చేసే నిర్ణయాలు తీసుకున్నాం.

ఎన్నికల సమయంలో వికృత రాజకీయాల కోసం నాటి అధికార పక్షం మిమ్మల్ని పింఛన్ విషయంలో ఎంతో క్షోభ పెట్టింది. ఆ మూడు నెలల పాటు మీరు పింఛన్ అందుకోవడానికి పడిన కష్టాలు చూసి నేను చలించిపోయాను. మండుటెండలో, వడగాడ్పుల మధ్య మీరు పడిన అగచాట్లు చూసి... ఏప్రిల్ నెల నుంచే పింఛన్ పెంపును వర్తింపచేస్తానని మాటిచ్చాను. అందులో భాగంగా ఏప్రిల్, మే, జూన్ నెలలకు కూడా ఈ పెంపును వర్తింప చేసి మీకు అందిస్తున్నాం. మూడు నెలలకు పెంచిన రూ.3000, జూలై నెల పింఛన్ రూ.4000 కలిపి మొత్తం రూ.7000 మీ ఇంటికి తెచ్చి ఇస్తున్నాం.

పింఛన్ల పెంపు వల్ల ప్రభుత్వంపై ఇకపై నెలకు అదనంగా రూ.819 కోట్ల భారం పడుతుంది. గడిచిన మూడు నెలలకు పెంచిన పింఛను ఇస్తాను అన్న హామీని నెరవేర్చేందుకు మరో రూ.1650 కోట్లు అదనంగా ఖర్చు చేస్తున్నాం. మీ శ్రేయస్సు కోసం ఆలోచించే మీ ప్రజా ప్రభుత్వం... దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జులై 1వ తేదీన రూ.4408 కోట్లను పింఛన్ల రూపంలో మీకు అందిస్తోంది.

సంక్షేమ పాలకుడు, సామాజిక పింఛన్ విధానానికి ఆద్యుడు అయిన స్వర్గీయ ఎన్టీఆర్ పేరుతో 'ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు' ఇకపై మీ ఇంటి వద్దనే పంపిణీ చేయబడతాయి. పెరిగిన పింఛనుతో మీకు ఆర్థిక స్వావలంబన, భరోసా లభిస్తుందని ఆశిస్తున్నాము. మీరు, మీ కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ప్రార్థిస్తూ.... మీకు ఎప్పుడూ మంచి చేయాలని చూసే ఈ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించమని కోరుతూ...

మీ

నారా చంద్రబాబు నాయుడు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



**మీ భద్రత – మా బాధ్యత**

బాబు గ్యారెంటీ

# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఇచ్చిన చారిత్రాత్మక హామీలపై నేను చేసిన తొలి 5 సంతకాలు

- 16347 పోస్టుల భర్తీకి
  మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం

- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేస్తూ
  రెండో సంతకం

- పింఛన్లను రూ.3000 నుంచి
  రూ.4000 లకు పెంచుతూ...
  జూలై నెల రూ.7000 లు
  పింఛన్ ఇచ్చేందుకు మూడో సంతకం

- అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ కోసం
  నాలుగో సంతకం

- నైపుణ్య గణన కోసం
  ఐదో సంతకం

